

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



శనివారం 25 జనవరి 2025 5 పేజీలు

# ప్రాణం తీసిన వివాహేతర సంబంధం

- భర్తను హత్య చేసి కోనేరులో పడేసిన వైనం
- మృతదేహం 40 రోజులు కోనేరులోనే
- ఈ నెల 21న తన భర్త కన్పించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసిన భార్య
- అనుమానంతో పోలీసులు తమదైనా పద్ధతిలో విచారణ
- బయటపడ్డ అసలు నిజం. ఉరివేసి, ఆపై సంచిలో చూట్టేసి



**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రోజురోజుకి అక్రమ సంబంధాల హత్యలు పెరిగిపోతున్నాయి. మూడు ముళ్ళు, ఏడడుగుల వేసి పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకొని కొన్ని రోజులకే అక్రమ సంబం ధాలు పెట్టుకుంటూ పచ్చని సంసారంలో నిప్పులు పోసుకొని జైలు పాలు అవుతున్న సంఘటనలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. కనీసం పుట్టిన పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించకుండా తమ సుఖసంతోషాలకు అలవాటు (మిగతా 2లో)



### అర్హత కలిగిన

# పేదలకు లబ్ధి చేకూర్చాలి

## - కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

అర్హత కలిగిన పేదలకు లబ్ధి చేకూర్చాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 36 వ వార్డులో ప్రజాపాలన వార్డు సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హులైన పేదల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, గత ప్రజాపాలన పై నాలుగు పథకాలకు సంబంధించిన వాటికి దరఖాస్తులు సమర్పించిన వారికి వార్డ్ సభలో ఆమోదం పొందడం, ప్రస్తుతం వార్డు సభల్లో సమర్పిస్తున్న దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ వార్డు సభలో ముసాయిదా జాబితాను చదవడం జరుగుతుందని, వాటిలో అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే తెలియ పరచాలని అన్నారు. అట్టి జాబితాలో పేరు రానివారు దరఖాస్తులు సమర్పించ వచ్చని, దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ అని, అట్టి దరఖాస్తులు మున్సిపల్ కార్యాలయంలో గాని తహసీల్దార్ కార్యాలయంలో గానీ (మిగతా 2లో)



### నిరసనలు, నీలదీతల మధ్య

# గోపాల్‌పేట్ గ్రామసభ...!

- అనర్హుల జాబితాపై విచారణకు డిమాండ్.
- ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అనర్హులున్నారంటూ నిలదీతలు.
- మా పేర్లు ఎటుపోయాయంటూ నిరుపేదల ఆందోళన
- ఈ జాబితా ఫైనల్ జాబితా కాదు... మళ్లీ దరఖాస్తులు తీసుకుంటామన్న అధికారులు.
- మళ్లీ దరఖాస్తులు సమర్పించిన లబ్ధిదారులు.
- ప్రజలకు నచ్చచెప్పి ప్రయత్నం చేసిన పోలీసులు.



**సూర్య నాగిరెడ్డి పేట్**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని గోపాల్‌పేట్ గ్రామపంచాయతీలో శుక్రవారం జరిగిన గ్రామసభ ప్రజల నిరసనలు, అధికారుల నీలదీతల మధ్య కొనసాగింది. అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జాబితా పేర్లను గ్రామసభలో చదువగా, ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో, రేషన్ కార్డుల జాబితాలో తమ పేర్లు లేవని అనర్హుల పేర్లు జాబితాలో చోటుచేసుకున్నాయంటూ గ్రామ మహిళలు, ప్రజలు తమ తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తూ గ్రామ సభలో (మిగతా 2లో)



# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**

ప్రముఖ తెలుగు దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆవిష్కరించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పివిఆర్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి క్యాలెండర్ ను ఆవిష్కరిం చారు. ఆర్మూర్ అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో ఎసిపి వెంకటేశ్వర రెడ్డి, (మిగతా 2లో)





# ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం

- ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు
- ఎమ్మెల్యేను కలిసి పూల బోకెను అందించిన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ నాయకులు నునుగొండ శ్రీనివాస్ 2లో

**సూర్య ఎల్లారెడ్డి**



# ప్రాణం తీసిన వివాహేతర సంబంధం

**(మొదటి పేజి తరువాయి)**

పడుతూ భార్య భర్తలు ఒకరికోకరు అడ్డుపడుతున్నారని చంపుకుంటున్నారు. ఇలాంటి ఘటనే కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే... కామారెడ్డి జిల్లా నెమలి గ్రామానికి చెందిన టేకుర్ల మైసయ్య (40) 40 రోజుల క్రితం నుండి కనిపించడం లేదు. ఈ విషయమై భార్య రాధ జనవరి 21న తన భర్త కనిపించడం లేదంటూ నసురుల్లాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న నసురుల్లాబాద్ ఎస్సై లావణ్య, భార్య రాధ పై అనుమానం వచ్చింది. భర్త 40 రోజుల క్రితం అదృశ్యమైతే ఈనెల 21న పోలీసులకు ఫిర్యాదు చేయడంపై భార్య రాధ పై అనుమానంతో పోలీసులు తమదైనా పద్ధతిలో విచారించగా అసలు విషయం వెలుగు చూసింది. తన భర్తను తాను, తనతో పాటు నాగరాజు అనే వ్యక్తితో కలిసి హత్య చేసినట్లు అంగీకరించింది. మృతుని భార్య రాధ చెప్పిన సమాచారం మేరకు హత్య చేసిన స్థలానికి వద్దకు ఎస్సై లావణ్య పోలీస్ వెళ్లి చూడగా సోమలింగేశ్వర ఆలయ సమీపంలోని కోనేరులో టేకుర్ల మైసయ్య మృతదేహం కనుగొన్నారు. ఉరి వేసి, ఆపై సంచిలో మూట కట్టి ఎవరికి కనిపించకుండా సోమేశ్వర్ ఆలయ కోనేరులో మృతదేహాన్ని పడేసినట్లు పోలీసులు గుర్తించారు. తన వివహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని నేపంతో ప్రియుడు నాగరాజు తో కలిసి భర్తకు హత్య చేసినట్టు పోలీసుల విచారణలో తేలింది. గత కొన్ని నెలలుగా టేకుర్ల మైసయ్య భార్య రాధ, నెమిలి గ్రామానికి చెందిన నాగరాజుతో వివాహేతర సంబంధం కొనసాగిస్తుంది. ఈ విషయంలో భార్య భర్తల మధ్య పలు సందర్భాల్లో గొడవలు జరిగినట్లు తెలుస్తుంది. భర్త మైసయ్యను హత్య చేస్తే తన వివహేతర సంబంధానికి ఇంకా అడ్డు తొలగుతుందని, పథకం ప్రకారం రాధ, ఆమె ప్రియుడు నాగరాజు తో కలిసి మైసయ్యను ఉరివేసి చంపి, సంచిలో మూట కట్టి సోమేశ్వర్ ఆలయ ప్రాంతంలోని కోనేరులో పడేశారు. తన భర్త అదృష్టమైనట్లు నాటకమాడి చివరికి పోలీసులకు చిక్కింది. నిందితులను ఇద్దరినీ పోలీసులు అదుపులో తీసుకోని విచారిస్తున్నారు. మృతుని తల్లి లచ్చవ్వ ఫిర్యాదు మేరకు పోలీసులు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం కోసం బాన్సువాడకు ఆసుపత్రి కి తరలించారు.

# ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం



**సూర్య ఎల్లారెడ్డి**

కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి నియోజకవర్గం లో ఎల్లారెడ్డి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం హైద్రాబాద్ లోని ఆయన నివాస గృహంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ తో స్థానిక కౌన్సిలర్ నీలకంఠం, నాయకులు నును గౌండ శ్రీనివాస్, విద్యాసాగర్ కలిసి పట్టణ అభివృద్ధి పట్ల ఎమ్మెల్యే తో చర్చించారు. పట్టణంలో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు ముమ్ముందు చే పట్టబోయే అభివృద్ధి పనులకోసం చర్చించారు. గతంలో కన్నా భిన్నంగా పట్టణాన్ని మరింత నిధులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. అన్ని వార్డులో కోటి రూపాయల వరకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని, వాటితో మురికి కాలువలు, సీసీ రోడ్డు నిర్మాణాలు, జరుగుతున్నాయన్నారు. ఇప్పటి వరకు 4 వార్డుల్లో పనులు ప్రారంభమయ్యాయ ని , మిగితా వార్డుల్లో త్వరలో పనులు ప్రారంభించి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతారు తెలిపారు. పట్టణంలో శాశ్వతంగా నీటి ఎద్ది లేకుండా అమృత్ 20 20 పథకం ద్వారా 30 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని చెప్పారు. ఈ నిధులతో పట్టణం నీటి ఎద్దది లేకుండా 4 వాటర్ ట్యాంకులను నిర్మించి నీటి సరఫరాను చేస్తామని చెప్పారు. పైప్ లైన్ ఏర్పాటు తర్వాత సీసీ రోడ్డు నిర్మాణాలు అన్ని వార్డుల్లో ప్రారంభిస్తా మన్నారు. డబల్ బెడ్ రూం లను అన్ని సౌకర్యాలను కల్పించి లబ్ధిదారులకు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. డబుల్ బెడ్ రూం లను అనీ సౌకర్యాలు పూర్తి చేసి వాటిని లబ్ధి దారులకు అందజేయడంలో ఆలస్యం జరిగిందని, త్వరలోనే అర్హులైన లబ్దిదారులకు అందిస్తామన్నారు. 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పాలక వర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు. అలాగే పెద్ద చెరువు కట్ట సుందరీకరణ పనులు వేగవంతం జరిగేలా సదరు కాంట్రాక్టర్ ను పురమాయించడం జరిగిందన్నారు. చెరువు కట్ట పై ఇప్పటి వరకు ఎల్లారెడ్డి శాసన సభ్యులుగా పనిచేసి దివంగతు లైన నేతల విగ్రహాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, వార్డు కౌన్సిలర్ నీలకంఠం, నాయకులు నును గౌండ శ్రీనివాస్, మంచిర్యాల విద్యాసాగర్,తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం

# అధ్యక్షునిగా మొగిలిపల్లి భూమేష్ గుప్తాఎన్నిక

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.కామారెడ్డి పట్టణ అధ్యక్షులుగా మొగిలిపల్లి భూమేశ్ గుప్తా కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారు లు తెలిపారు. ఈ పదవిలో భూమేష్ గుప్త కొనసాగుతారని వారు తెలిపారు. పట్టణ అధ్యక్ష పదవికి పోటాపోటీగా ముగ్గురు వ్యక్తులు పోటీపడి ఎ ట్టకేలకు ఎన్నికల అధికారులు కీలక సభ్యుల ఆదేశాల మేరకు ఎన్నిక ఏకగ్రీవం అయ్యేందుకు అన్ని సంఘాల నాయకులు కలిసి ఎన్నికను ఏకగ్రీవం చేసినట్లు పట్టణ అధ్యక్షులు



మొగిలిపల్లి భూమేష్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా యొక్క గెలుపు నాకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు. శుక్రవారం ఉదయం మొగిలిపల్లి భూమేష్ గుప్తా ఆర్యవైశ్యులతో నామినేషన్ వేయడానికి భారీగా ర్యాలీతో బయలుదేరి వెళ్లి నామినేషన్ వేశారు. అనంతరం ఎట్టకేలకు ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మీ అన్న వాళ్ళు అందరు ఇంట్లో ఉన్నారు.ఏది ఏమైనా నాపై గురుతర బాధ్యత ఉందని ఆర్యవైశ్య సంఘాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని ఎవరికి ఎటువంటి సమస్య వచ్చిన తాను ముందుండి అభివృద్ధికి పాటుపడతారని తెలిపారు.ఈ సందర్భంగా రాఘవేంద్ర గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ తరపున హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్ష లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు కైలాస్ శ్రీనివాసరావు,శెని శెట్టి గౌరీ శంకర్,కొన్నకి కృష్ణమూర్తి, కొక్కొండ రవీందర్,యాద



నాగేశ్వరరావు, కొండ బైరయ్య, ముప్పారపు ఆనంద్, మోటూరి శ్రీకాంత్,గుండెల భాస్కర్ అధికారులతో పాటు చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు కంచర్ల లింగం చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులతో పాటు ఇతర సంఘాల నాయకులు సుమారు 500 మంది ఈ ఎన్నికల్లో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. త్వరలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకుంటామని అందరి అభిప్రాయాలమేరకే నూతన కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు త్వరలో తేదీలను ప్రకటిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పేరుపేరునా నా గెలుపు నాకు కృషి చేసినఆర్యవైశ్య సంఘ సభ్యులకు నా యొక్క కృతజ్ఞతలు. అని తెలిపారు.

# నిరసనలు, నీలదీతల మధ్య గోపాల్‌పేట్ గ్రామసభ...!

**(మొదటి పేజి తరువాయి)**

అధికారులను ప్రశ్నిస్తూ నిలదీశారు. దీంతో గ్రామసభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకుని తాము ఎదురుచూస్తుండగా జాబితాలో తమ పేర్లు లేకపోవడం పట్ల ప్రజలు తీవ్ర నిరసనలు వ్యక్తం చేశారు. జాబితాలో ఉత్తమ పేర్లు ఎందుకు రాలేవంటూ వారు అధికారులను ప్రశ్నించారు. ప్రస్తుతం చదివిన జాబితా ఫైనల్ జాబితా కాదని అధికారులు ప్రజలకు మహిళలకు నచ్చజెప్పి ప్రయత్నం చేసిన ఎలాంటి ఫలితం కనబడలేదు. అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి నందునే జాబితాలో అనరుల పేర్లు చోటుచేసుకున్నాయంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనరుల జాబితా పై వెంటనే విచారణ జరిపి వారిని జాబితా నుంచి వెంటనే తొలగించాలని వారి డిమాండ్ చేశారు. జాబితా నుంచి అన్హరులను తొలగిస్తామని ఎంపీడీవో ప్రభాకర్ చారి తెలిపారు. జాబితాలో పేర్లు రానివారు ఇందిరమ్మ ఇండ్ల కోసం, కొత్త రేషన్ కార్డుల కోసం తిరిగి గ్రామ సభలో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. జాబితాలో పేర్లు లేని వారు తిరిగి ఇందిరమ్మ ఇండ్ల కోసం రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు.శుక్రవారం గోపాల్ పేట్ తోపాటు బొల్లారం, చిన్న ఆత్మకూర్, గోలి లింగాల, కన్నా రెడ్డి , జల్లపూర్, మాసంపల్లి, మెల్ల కుంట తండా, జప్తి జనగం పల్లి, గ్రామపంచాయతీలో గ్రామసభలు, నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని రత్నం, ఎంపీడీవో ప్రభాకర్ చారి, తాసిల్దార్ శ్రీనివాస్ రావు, ఏపీఎం జగదీష్ కుమార్, ఆర్ ఐ మొహమ్మద్, మండల పశు వైద్యాధికారి రవికుమార్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్ దినపత్రిక ఆవిష్కరణ

**(మొదటి పేజి తరువాయి)**



ఆర్మూర్ రూరల్ సిఐ శ్రీధర్ రెడ్డి, పెర్కిట్ లో గల మోట ర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ ంలో వివేకానంద రెడ్డి, ఫార్మర్ ట్రాఫిక్ సిఐ రమేష్‌లు క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం వారికి క్యాలెండ ర్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ స్టాఫ్ రిపోర్టర్ శంకర్, రూరల్ రిపోర్టర్ సతీష్, పొన్నాల చంద్రశేఖర్, సూరజ్ కుమార్, ప్రశాంత్, జాఫర్ అలీ, నాయకులు అయ్యప్ప శ్రీనివాస్, కొంత మురళి, ప్రసాద్‌పాల్గొన్నారు.

## అర్హత కలిగిన పేదలకు లబ్ధి చేకూర్చాలి

**(మొదటి పేజి తరువాయి)**

సమర్పించ వచ్చని తెలిపారు. మున్సిపల్ ఛైర్పర్సన్ ఇందు ప్రియ మాట్లాడుతూ, రేషన్ కార్డుల కొరకు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, ఇళ్ల స్థలాలు లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన వారందరికీ లబ్ధి కలిగే వరకు దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, మున్సిపల్ కమీషనర్ స్పందన, వార్డు కౌన్సిలర్ లతా శ్రీనివాస్, మున్సిపల్ డిప్యూటీ ఈఈ వేణుగోపాల్ , మున్సిపల్ సిబ్బంది, వార్డులోని ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై ఉరివేసుకొని ఒకరు మృతి

**సూర్య లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన దేమే నాగరాజు 31 అనే వ్యక్తి మద్యానికి బానిసై ఆత్మహత్యకు పాల్పడ్డాడని లింగంపేట్ ఎస్సై సుధాకర్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి గత రెండు సంవత్సరాల నుండి నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో స్వీపర్గా పనిచేస్తున్నడన్నారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని నాగరాజు భార్య,కూతురు వారి తల్లి గారింటికి పోయారన్నాడు ఈ నెల 23 సాయంత్రం అందాజ ఏడు గంటలకు తన విధులు ముగించుకొని లింగంపేటకు వచ్చాడు ఇంటి దగ్గర ఉన్నటువంటి తల్లి బాలమ్మతో త్రాగడానికి డబ్బులు ఇవ్వమని గొడవపడి తన తల్లి అయిన భాలమనిని కొట్టి ఇంట్లో నుండి వెళ్లి కొట్టగా బాలమ్మ రాత్రి తన పక్క ఇంట్లో పడుకుని ఉదయం లేచి తన కొడుకు అయిన నాగరాజును పిలువగా పలకకుండా తలుపులు తీయక పోవడంతో గ్రామస్తుల సహాయంతో తలుపులు తెరిచి లోపలికి వెళ్లి చూడగా నాగరాజు ఫ్యాన్ కి చీరతో ఉరి వేసుకొని చనిపోయాడన్నారు.మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు.మృతునికి భార్య స్వప్న, కుతూరు సహస్ర ఉందన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసో త్సవాల సందర్భంగా

# టి జి ఎస్ ఆర్ టి సి ఆధ్వర్యంలో అత్యుత్తమమైన డ్రైవర్లకు సన్మానం

### - ఆర్టీసీ డిఎం ఇందిరా

**సూర్య కామారెడ్డి**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా టి ఎస్ ఆర్ టి సి ఆధ్వర్యంల ోకామారెడ్డి బస్సు డిపో లో శ్రీమతి పి ఇందిర డిపో మేనేజర్ ప్రత్యేక కార్యక్రమం సభ నిర్వహించారు. ఈ సభలో ఎం శ్రీనివాస్ ఎం వి ఐ, శ్రీమతి నాగమణి ఎం వి ఐ, మరియు శ్రీ మహేష్ ట్రాఫిక్ ఎస్ఐ వారి సిబ్బంది పాల్గొన్నారు. సురక్షితమైన డ్రైవింగ్ ప్రయాణికుల భద్రత మరియు సురక్షిత శుభప్రదమైన బస్సు ప్రయాణం డ్రైవర్ల వల్లనే సాధ్యమవుతుందని



వారు సభలో తెలిపినారు. కామారెడ్డి డిపోలో ముగ్గురు అత్యుత్తమమైన డ్రైవింగ్ అలవాట్లు గల డ్రైవర్లను వారు సత్కరించినారు ఎం ఐ అలీ 675 165 డ్రైవర్ 28 సంవత్సరాల సర్వీసు, జావీద్ 675 209 డ్రైవర్ 27 సంవత్సరాల సర్వీసు, మరియు ఏ ఎల్ ఎన్ గౌడ్ 675415 డ్రైవర్ %ఎ%26 సంవత్సరాల సర్వీసు లలో ఒక్క చిన్న ప్రమాదం కూడా వీరి ద్వారా జరగలేదు అని వారు తెలిపినారు. వారిని ప్రమాద రహిత డ్రైవర్లుగా సన్మానించారు. అనంతరం డిపో గ్యారేజి మెకానిక్ సాయిలు, నవీన్ బస్సులకు సరియిన మెంటనేన్స్ చేసి బ్రేక్ డౌన్ కాకుండా చేసినందుకు వారిని కూడా సన్మానించడం జరిగింది. డిపో మేనేజర్ ఆధ్వర్యంలో డిపో సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ డాక్టర్లచే రక్త దాన శిబిరం మరియు కంటి పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తో పాటు ఇతర సిబ్బంది, సూపర్వైజర్లు డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో ఏ పాజిటివ్ రక్తం అందజేత...

**- 33 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలుస్తున్న రవి...**

**- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు...**

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఎల్లవ్వ (62) కు ఆపరేషన్ నిమిత్తమై ఆర్విఎం వైద్యశాలలో ఒంటిమామిడిలో అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో దోమకొండ మండల కేంద్రానికి చెందిన రవి మానవతా దృక్పథంతో స్పందించి 33 వ సారి రక్తాన్ని అందజేయడం జరిగిందనీ ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణలో ఎక్కడ లేని విధంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో 100 మంది రక్తదాతలు సంవత్సరానికి మూడు నుండి నాలుగు సార్లు రక్తదానం చేస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్నారని, అందులో రవి కూడా ఒకరిని ఏమాత్రం ప్రయోజనం ఆశించకుండా తోటి వారి ప్రాణాలను కాపాడడం కోసం ఎంత దూరమైనా వెళ్లి రక్తదానం చేయడం వారికి సమాజం పట్ల ఉన్న బాధ్యత కూడా నిదర్శనంగా కనబడుతుందని అన్నారు. రక్తదాత కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు.

## అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తాం

**సూర్య రెంజల్**



అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ అన్నారు. మండలంలోని తాడి బిలోలి, సాటపూర్ గ్రామపం చాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రజాపాలన గ్రామసభల లో లబ్ధిదారుల పేర్లను తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డు సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు ఒకవేళ నమోదు కాకపోయి ఉంటే మా వారు మళ్ళీ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. విడుదల వారీగా సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ సభలో చదివి వినిపించిన జాబితాలలో ఏవైనా పొరపాట్లు ఉంటే తెలియజేయాలని అన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పరిశీలించటం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రఫీ హైమద్, సూపరిడెంట్ శ్రీనివాస్, ఆర్ఐ రవికుమార్, జూనియర్ అసిస్టెంట్ గౌతమ్, పంచాయతీ కార్యదర్శులు మహబూబ్ అలీ, శ్రీకాంత్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, మాజీ సర్పంచ్ ఏకార్ పాషా, నాయకులు సాయ రెడ్డి, జావిద్, నితిన్, నరసయ్య, హాజీ ఖాన్, సురేష్, శ్రీనివాస్, శాఖల అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బోరను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి పట్టణంలోని స్థానిక 39 వ వార్డులో ప్రియా టాకీస్ రోడ్డులో ఉందని కౌన్సిలర్ చైర్పర్సన్ దృష్టికి తీసుకు వెళ్లడం వెంటనే స్పందించి అధికారులతో అక్కడ బోర్ వేయిం చడం జరిగిందని ఆమె తెలిపారు. శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ కొబ్బరికాయ కొట్టి బోరును ప్రారంభించారు. అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ చెట్లు నాటేటప్పుడు ప్రతి ఒక్కరి బాధ్యత అని పర్యావరణాన్ని కాపాడాలని ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, వార్డ్ కౌన్సిలర్, శ్రీనివాస్,కౌన్సిలర్లు చాట్ల వంశీ, పంపరి శ్రీనివాస్,పాత కృష్ణమూర్తి, మోటూరి శ్రీకాంత్,గోనె శ్రీనివాస్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టీయూ సౌత్ క్యాంపస్ లో రక్తదాన శిబిరం

**సూర్య- బిక్కనూర్**



తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధి లోని దక్షిణ ప్రాంగణంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీయూ సౌత్ క్యాంపస్ ఎకో క్లబ్ మరియు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాకు చెందిన రోనాల్డ్ రోస్ హెల్త్ సొసైటీ బ్లడ్ సెంటర్ల సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రక్తదానంపై 'ప్రాణాలను కాపాడు – వీలైతే ఎక్కువమందికి అవగాహన కల్పించు' అనే లక్ష్యంగా చేసుకొని రక్తదాన శిబిర కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడవచ్చునని గుర్తు చేశారు. రక్తదానం యొక్క విశిష్టతను విద్యార్థులకు కూలంకుషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వరి,రోనాల్డ్ రోస్ సంస్థ సెక్రటరీ వినోద్, ఉపాధ్యక్షుడు రామచందర్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ లలిత, డాక్టర్ హరిత, డా.మోహన్ బాబు,డా.అంజయ్య,డా డాక్టర్ యాలాద్రి, డా.నారాయణ, డా.నర్సయ్య,డా.వైశాలి, డా.రమాదేవి,డా. ఇంద్రకరణ్ రెడ్డి,దిలీప్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## తిప్పాపూర్ లో సజావుగా సాగిన ప్రజా పాలన గ్రామసభ

**సూర్య- బిక్కనూర్**



ప్రజా పాలన గ్రామసభలలో భాగంగా మండలంలోని తిప్పాపూర్ లో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం ప్రజా పాలన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి ఆనందం గ్రామానికి నూతనంగా వచ్చిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఇప్పటివరకు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే అర్హులైన వారందరికీ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇతర ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీధర్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి మౌనిక, కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు స్వామి, నాయకులు ధర్మయ్య ,సిద్ధిరాములు ,గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు

## ప్రభుత్వ గురుకులాల్లో చేరి విద్యావంతులు కావాలి

**సూర్య- బిక్కనూర్**



ప్రభుత్వ గురుకులాలలో విద్యార్థులు చేరి విద్యావంతులు కావాలని, మండల కేంద్ర శివారులోని స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రఘు అన్నారు. శుక్రవారం గురుకుల పాఠశాలలో చేరే ఐదవ తరగతి విద్యార్థులకు సంబంధించిన అర్హత పరీక్ష కరపత్రాలను ఆయన విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు రామ్ శంకర్, వెంకటేశం సిద్ధిరామేశ్వర్ నగర్ గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కల్పన, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

**సూర్య నిజామాబాద్**

మైనార్టీ గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్ సయ్యద్ అర్షి ఇక్బాల్ తెలిపారు. డిచ్ పల్లి మండలంలోని ఘన్పూర్ అల్ప సంఖ్యాక గురుకుల పాఠశాల,కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని విద్యార్థులు,తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ అర్షి ఇక్బాల్ ప్రకటన విడుదల చేశారు. 5 వ తరగతిలో 60 మైనార్టీ సీట్లు, 20 మైనార్టీ యేతర సీట్లు ఉన్నాయి. 6 వ తరగతి నుండి 8 వ తరగతి వరకు మిగిలిపోయిన సీట్ల కొరకు కూడా దరఖాస్తు చేసుకోవాలని,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ 30 బైపిసి 30 సీట్లు మైనార్టీ సీట్లు, నాన్ మైనార్టీ 10 సీట్లకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యం లో తల్లిదండ్రులు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆయా తరగతుల్లో ప్రవేశాలకు వెంటనే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## పేదల సంక్షేమం కొరకే ప్రజా పాలన 32వ వార్డ్ కౌన్సిలర్ మదూరి అనూష ప్రసన్న కుమార్

**సూర్య కామారెడ్డి**



పేద ప్రజల అభ్యున్నతి కొరకు ప్రజా పాలన నిర్వహించడం జరుగుతు ందని 32 వ వార్డు కౌన్సిలర్ అనూ ష మదూరి ప్రసన్నకుమార్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున వార్డులోని స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక వార్డు శిబిరంలో ప్రజలు చాలామంది ఇందిరమ్మ ఇళ్ల కొరకు ఆత్మ భరోసా కొరకు లేనివారు తమ పేర్లను నమోదు చేసుకోవడానికి శిబిరం దగ్గర బారులు తీరారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వార్డ్ ప్రజల గురించి అనూష మదూరి మాట్లాడుతూ ఎవరికి ఎలాంటి అన్యాయం జరగకుండా తప్పనిసరిగా అర్హులైన అందరికీ రేషన్ కార్డులు వస్తాయని, ఇందిరమ్మ ఇల్లు కూడా వస్తాయని ఆమె భరోసా కల్పించారు. వార్డు ప్రజలు అధికారులకు పాలన యంత్రంగానికి సహకరించాలనిక ోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సురేందర్ జూనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ, వార్డు అధికారి ఎన్ స్రవంతి, ఇందిరమ్మ కమిటీ శారద లక్ష్మి ప్రసన్నకుమార్ రాజ్ కుమార్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలి ఏ ఎం వి ఐ జె శ్రీనివాస్ రెడ్డి

**సూర్య కామారెడ్డి**



ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యగా ఉండాలి అని ఎటువంటి ఒత్తిడి,అలజడి కి లోనవ్వకుండా బస్సు నడపాలి అని ఆర్ టి సి డిపో నందు రహదారి భద్రత అవగహన సదస్సులో భాగంగా డ్రైవర్స్ ని ఉద్దేశించి మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి సి డిపో మేనేజర్ ఇందిర, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ మరియు మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ ఆర్. నాగలక్ష్మి పాల్గొన్నారు. అత్యుత్తమ డ్రైవర్స్ ని మరియు మెకానిక్స్ ను సత్కరించారు. అవగాహనా సదస్సు లో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించి తిరిగి డిపో కి చేరుకొని ఉచిత కంటి పరీక్షలు మరియు రక్తదాన శిబిరలలో పదుల సంఖ్యలో పాల్గొని కార్యక్రమంన్ని దిగ్విజయం గా నిర్వహించారు.

## తాండూర్ లో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం స్థలం ఎంపిక

**సూర్య నాగిరెడ్డి పేట్**

నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూరు గ్రామంలో ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యం లో నూతనంగా ఏర్పాటు చేయనున్న సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేసినట్టు స్థానిక తహసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం తాండూర్ గ్రామ శివారులోని సర్వేనెంబర్ 86 లో గల నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని తాండూర్ గ్రామ ప్రజా ప్రతినిధులతో కలిసి సర్వేయర్ ద్వారా సర్వే జరిపి స్థలాన్ని ఎంపిక చేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మొహమ్మద్,సర్వేయర్ కరుణాకర్, నాయకులు సంగయ్య , కిష్టయ్య , ప్రభాకర్ ,మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చి యువతను ఆదుకుంది మేమే

**- ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ వెల్లడి**

**సూర్య మోర్తాడ్**

గత పది సంవత్సరాల కాలంలో యువతకు ఉద్యోగాలు దొరకక నిరాశ నిస్పృహాలతో నిరసించి పోయారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 55 వేల ఉద్యోగాలు ఇచ్చి యువతను ఆదుకొందని, నిరుద్యోగుల కళ్ళలో ఆనందం నింపామని, ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని ఆర్ ఎన్ బి ఫంక్షన్ హాల్లో శుక్రవారం ప్రజా పాలన గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈరవత్రి అనీల్ గ్రామ సభలో గ్రామ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలో డీఎస్సీ పెట్టి, ఉద్యోగాల భర్తీ చేసి, ఇది ప్రజా ప్రభుత్వం అని నిరూపించుకుందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ, తెలుగు దేశం పార్టీ హయాంలో రెండు సంవత్సరాల కొకసారి డిఎస్సి పెట్టి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన విషయాన్ని గుర్తు



చేశారు. కానీ గత బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఒక్క డీఎస్సీ పెట్టలేదని నిరుద్యోగ యువతపై చిన్నచూపు చూసిందన్నారు. పేద, నిరుపేద, నిరుద్యోగ కుటుంబాలకు తీరని అన్యాయం చేసిందన్నారు. అనంతరం రాష్ట్ర సహకార లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా రేషన్ కార్డుల పంపిణీ పార్టీలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి కార్డుల జారీ చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎస్సీ, బీసీ, ఎస్టి మైనార్టీల కుటుంబాల గౌరవాన్ని పెంచి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచే విధంగా కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. అనంతరం బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వం, ఇది పేదల ప్రభుత్వమని అన్నారు. ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రభుత్వం కాబట్టి ప్రజల సంక్షేమం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. జిల్లావ్యాప్తంగా అక్కడక్కడ జరుగుతున్న గ్రామసభల్లో కొంతమంది పనిగట్టుకొని కావాలని గ్రామ సభల్లో గందరగోళం సృష్టిస్తున్న సంఘటనలను ప్రజలు గమనిస్తున్నట్లు చెప్పారు. సమయం వచ్చినప్పుడు ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు. గత చరిత్ర చూస్తే ప్రజలకు కనీసం ప్రశ్నించే అవకాశం లేకుండా నిర్బంద నీడలో ప్రభుత్వ పాలన కొనసాగించిన సంఘటనలను ఒక్కసారి గుర్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం...

**- ఎంపీడీవో నాగనాథ్..**

**సూర్య- నవీపేట్**



అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎంపీడీవో నాగనాథ్ అన్నారు. శుక్రవారం స్టేషన్ ఏరియా గ్రామపంచాయతీలో జరిగిన ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమానికి కార్యదర్శి నవ్య శ్రీ అధ్యక్షత వహించగా ప్రత్యేక అధికారి ఎంపీడీవో నాగనాథ్ పాల్గొన్నారు. ప్రజా పాలన గ్రామసభలో ప్రభుత్వం అందజేస్తున్న రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులకు ఎంపికైన లబ్ధిదారుల యొక్క పేర్లను గ్రామసభలో చదివి వినిపించారు. ఎంపీడీవో నాగనాథ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలను ప్రారంభించడం జరుగుతుందని. ఇందులో రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల పథకాలను అమలు చేయడం జరుగుతుందని. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందజేస్తామని. ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అర్హత కలిగి లబ్ధిదారుల లిస్టులో పేరు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ షకీల్, రాయల కృష్ణ, నరహరి, ఫకీరా, విక్రమ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన పేద కుటుంబాలకు లబ్ధి చేకూరే విధంగా పథకాలు మంజూరు

**- అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్**

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

అర్హత కలిగిన పేద కుటుంబాలకు లబ్ధి చేకూరే విధంగా పథకాలు మంజూరు చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ తెలిపారు. శుక్రవారం గాంధారి మండలం ఖర్కవాడి గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో గ్రామ సభ ఆమోదం మేరకు అర్హత కలిగిన వారికి లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఇంతకు క్రితం ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకోనీ వారు ఇపుడు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న జాబితాలను గ్రామ సభలో చదివి వినిపించడం జరుగుతుందని, అట్టి జాబితాలో అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే తెలియజేయాలని అన్నారు. దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ గ్రామ సభలో తహసీల్దార్, పంచాయతీ కార్యదర్శి, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.






## ఆశ్రమ పాఠశాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం..

**- పాల్గొన్న ఎమ్మెల్యే, ఆగ్రో చైర్మన్**

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారు నిర్వహించిన బేటి బచా వో బేటి పడావో కార్యక్రమం పది సంవత్సరాలు పురస్కరించుకొని జాతీయ బాలికల దినోత్సవం వేడుకల కార్యక్రమాన్ని బాన్సువాడలోని ఆశ్రమ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మొక్కలు నాటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆగ్రో చైర్పర్సన్ కాసుల బాలరాజు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఏ ప్రమీల, ముఖ్య నాయకులు అధికారులు, సి డబ్ల్యు సి మెంబర్ స్వర్ణలత, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, మహిళా సాధికారికత సిబ్బంది, సఖి సిబ్బంది, ఐసిపిఎస్, చైల్డ్ లైన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## నేటితో ముగిసిన ప్రజాపాలన గ్రామసభలు

**సూర్య రెంజల్**

మండలంలో నేటితో ప్రజా పాలన గ్రామసభలు ముగిసి నట్లు అధికారులు తెలిపారు. రెంజల్ వీరన్న గుట్ట, వీరన్న గుట్ట తండా గ్రామాలలో శుక్రవారం ప్రజా పాలన గ్రామసభలను ప్రత్యేక అధికారులు తాహసిల్దారు శ్రావణ్ కుమార్, వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ గృహాలు, రైతు భరోసా పథకాలలో లబ్ధిదారులై ఉంటే వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతాయని, లేనియెడల వారు దరఖాస్తులను చేసుకుంటే విడుదల వారీగా అందజే యడం జరుగుతుందన్నారు. నేటితో గ్రామసభలను ముగించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు ఏపీఎం చిన్నయ్య, జూనియర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు రాజేందర్ రావు, వెంకటరమణ, రాజు, నవీన్, శివకృష్ణ, సలీం, మాజీ సర్పంచులు రమేష్ కుమార్, గణేష్ నాయక్, గ్రామాల ప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

**సూర్య- బిక్కనూర్**



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని మండల ప్రత్యేక అధికారిని రజిత చెప్పారు. ప్రజా పాలన గ్రామసభలో భాగంగా శుక్రవారం మండలంలోని కాచాపూర్ గ్రామంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో శివప్రసాద్ మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన నూతన రేషన్ కార్డు లబ్ధిదారుల వివరాలు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల వివరాలను ప్రకటించారు. అర్హులై ఉండి జాబితాలో పేరు రానివారు దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వ పథకాల విషయంలో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వ పథకాలు అందించడం నిరంతర ప్రక్రియ అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్, సీనియర్ నాయకులు లింగాల కిష్ట గౌడ్, అధికారులు, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## చలో నిజామాబాద్ కు భారీగా తరలి రావాలి

**సూర్య రెంజల్**



వెయ్యి గొంతుకలు లక్ష డప్పులు మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసిం గారి భూమయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం పత్రిక విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.... వెయ్యి గొంతుకలు లక్ష డప్పులు కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ రావటం జరుగుతుందని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణలో భాగంగా ఫిబ్రవరి 7న హైదరాబాద్లో తలపెడుతున్నటువంటి వెయ్యి గొంతుకలు లక్ష డప్పులు కార్యక్రమంలో భాగంగా నిజాంబాద్ లో జరుగుతున్న కార్యక్రమానికి జిల్లాలోని మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పోశెట్టి, మోహన్, సాయిలు, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**సూర్య .బీర్కూర్.**



బీర్కూర్ మండల కేంద్రంలో శుక్రవారం రోజు గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సభని నిర్వహించారు. ఈ గ్రామ సభలో తహసిల్దార్ లత మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని, గ్రామసభలో ఏర్పాటు చేసినటువంటి జాబితాలో పేరు లేనట్లయితే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు ఇది నిరంతర ప్రక్రియ అని ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతాయని ఆమె తెలిపారు. కొంత మంది గ్రామ ప్రజలు ప్రభుత్వం అందిస్తున్నటువంటి సబ్సిడీ అందడం లేదని ఆమె దృష్టికి తీసుకెళ్లడంతో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామ సభలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక ఎస్సై రాజశేఖర్ భద్రతను కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల ,వైస్ చైర్మన్ యామ రాములు, మండల పరిషత్ అధికారి భాను ప్రకాష్, మాజీ ఎంపీపీలు రఘు, విజయ్ ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగారాం, శశికాంత్, శంకర్ , కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల వివరాలు విడుదల

**సూర్య రాజంపేట**

శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజంపేట మండలానికి సంబంధించిన ఓటర్ల వివరాలు విడుదల చేయడం జరిగింది.
పురుష ఓటర్లు: 4547
మహిళా ఓటర్లు: 5047
మొత్తం ఓటర్లు: 9594
ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన వివరాలు:
పురుష ఓటర్లు: 6187
మహిళా ఓటర్లు: 6579
మొత్తం ఓటర్లు: 12766
రాజంపేట మండలానికి సంబంధించిన మొత్తం వివరాలు:
పురుష ఓటర్లు: 10734
మహిళా ఓటర్లు: 11360
మొత్తం ఓటర్లు: 22360
ఈ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి ఓటరికి తమ ఓటు హక్కు ప్రాముఖ్యతను గుర్తుచేసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు.

# అసత్య ప్రచారాలు ఎవరు నమ్మరు!

## - రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి అసత్య ప్రచారాలు - జూకంటి మోహన్ రెడ్డి

రాజంపేట సూర్య

తమ వ్యక్తిగత సబల్య కోసం తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఈ అసత్య ప్రచారాలు ఎవరు నమ్మరని జుకంటి మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... రాజంపేట గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తమపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారు చేసిన ఆరోపణలు నిజమని నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధమని అన్నారు. మా వంశపరంగా వస్తున్న భూములను ప్రభుత్వ పాఠశాల కి, సొసైటీకి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భూములు అందజేశామని 637 సర్వే నెంబర్లు 12 గుంటల భూమి కబ్జా చేసారని చేసిన ఆరోపణలు వాస్తవం కాదని చట్టపరంగా రికార్డులు పట్టాలు



ఉన్నాయని 576 సర్వే నంబర్లు రెండు ఎకరాల నా సొంత భూమి ఉందని అందులో ఎలాంటి భూమి కబ్జా చేసిన దానికి నేను ఏ శిక్ష వేసిన సిద్ధంగా ఉంటానన్నారు,569 సర్వే నెంబర్లు అస్సలు భూమిలేదని 20 ఎకరాలు ఎలా కబ్జా చేస్తానని అందులో ఒక్క గుంట ఉందని నిరూపించిన గ్రామస్తుల సమక్షంలో ఏ శిక్ష వేసిన నేను సిద్ధంగా ఉంటానని కాలేశ్వరం ప్రాజెక్టు కాలువలో మూడు లక్షలు తీసుకున్నని అసత్య ప్రచారాలు చేస్తూ వ్యక్తిగత కక్షలతో నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ గురువారం ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి వినతి పత్రం అందజేయడం సరైనది కాదన్నారు. వారు చేసిన ఆరోపణలు నిజం ఉంటే అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకున్న దానికి నేను సిద్ధమని అన్నారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజల్లో నా పరువు తీసేపనులలో ఉన్నారని, అలా తప్పుడు ఆరోపణలు చేసినవారిపై చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని, రాజంపేట నూతన మండలం ఏర్పడడానికి నేను ఎంతో కృషి చేసిన నాకు ఇలాంటి అసత్య ప్రచారాలు చేసి నన్ను రాజకీయంగా దెబ్బతీయడానికి కుట్రలోని భాగం అని అన్నారు.

# రాజకీయ కక్షతోనే ఇదంతా..

## - రైతుబంధు సమితి బీఆర్ఎస్ మాజీ మండల ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి

సూర్య రాజంపేట

రాజంపేట గ్రామానికి చెందిన జూకంటి మోహన్ రెడ్డి శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, తాను చేసిన సేవలను గుర్తు చేస్తూ, తనపై చేస్తున్న అసత్య ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, వాటిని ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, తనపై వ్యక్తిగత కక్షలతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు.తన కుటుంబ సభ్యులు వంశపారంపర్యంగా ఉన్న భూములను ప్రభుత్వ పాఠశాల, సొసైటీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అందజేసినట్లు వివరించారు. సర్వే నంబర్ 637లో 12 గుంటల భూమి కబ్జా చేశారని చేసిన ఆరోపణలు నిరాధారమని, చట్టపరమైన రికార్డులు తన వద్ద ఉన్నాయని చెప్పారు. తన సొంత భూమి సర్వే నంబర్ 576లో 2 ఎకరాలు మాత్రమే ఉందని, 569 నంబర్‌లో భూమి అస్సలు లేదని, 20 ఎకరాలు కబ్జా చేశానన్న ఆరోపణలు అసత్యమని ఆయన తెలిపారు. "తప్పు చేసినట్లు నిరూపిస్తే, నేను ఏ శిక్షకు అయినా సిద్ధంగా ఉంటాను," అని మోహన్ రెడ్డి ధైర్యంగా అన్నారు.కాళేశ్వర ప్రాజెక్టు కాలువ ద్వారా 3 లక్షలు తీసుకున్నానన్న ఆరోపణలను కూడా ఖండిస్తూ, అవన్నీ తప్పుడు ప్రచారాలని స్పష్టం చేశారు. "నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీకి వినతిపత్రం అందించడం సరికాదు. నా పై చేసిన ఆరోపణలు నిజమైతే, సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నేను స్వాగతిస్తాను," అని ఆయన పేర్కొన్నారు.తన పరువు తీసేందుకు కుట్ర పన్నుతున్న వారిపై చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేస్తూ, "రాజంపేట నూతన మండలం ఏర్పాటుకు నేను ఎంతో కృషి చేశాను. అలాంటి నన్ను ఇలాంటి ఆరోపణలతో రాజకీయంగా దెబ్బతీయాలని చూస్తున్నారు. కానీ ప్రజలు ఈ అసత్య ప్రచారాలను నమ్మరు," అని మోహన్ రెడ్డి ధైర్యంగా పేర్కొన్నారు.

# నిలదీతల మధ్య ముగిసిన ప్రజాపాలన గ్రామ సభలు

సూర్య,లింగంపేట్



ప్రజాపాలన ఇందిరమ్మ భరోసే గ్రామసభలు శు క్రవారం నాటితో నిలదీతల మధ్య ముగిసాయి.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోస,రేషన్ కార్డు,రైతు భరోస పథకాలను చేపట్టింది. ఈనెల 21 నుండి ప్రారంభమైన గ్రామసభలు నేటితో ముగిశాయి.శుక్రవారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో ప్రత్యేక అధికారి సతీష్ అధ్యక్షతన చేపట్టిన ప్రజాపాలన ఇందిరమ్మ గ్రామసభల నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి సతీష్ మాట్లాడుతూ నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం గ్రామసభ నిర్వహించి అభ్యంతరాలు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు.ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయ మన్నారు.మండలంలోని బాయంపల్లి, కొయ్యగుండు తండా, మోతే, ముస్తాపూర్, నల్లమడుగు,నల్ల మడుగు పెద్ద తండా,ఎల్లారం, ఎల్లమ్మ తండాలో ప్రజా పాలన ఇందిరమ్మ భరోసా గ్రామసభలు నిలదీతల మధ్య కొనసాగాయి. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామానికి సొంత డబ్బులతో సీసీ కెమెరాల ఏర్పాటు

## - గొప్ప మనసు చాటుకున్న గద్దం మహేందర్

సూర్య కమ్మర్ పల్లి



కమ్మర్ పల్లి మండలంలోని చౌటుపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నూతనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగినది. సీసీ కెమెరాలు ఏర్పాటు ప్రారంభోత్సవం స్థానిక కమ్మర్ పల్లి మండల ఎస్సై అనిల్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా సీసీ కెమెరాలకు సంబంధించినా దాత చౌట్ పల్లి గ్రామస్తుడైన గద్దం మహేందర్ రియన్స్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ నిజామాబాద్ మరియు కరీంనగర్ గారు 95 వేల రూపాయలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగినది. తన పుట్టిన సొంత ఊరు పైన మక్కువతో ఇంత గొప్ప మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గ్రామానికి వాస్తవ్యుడైన మహేందర్ ని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ మరియు ఎస్సై మరియు స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ అయిన స్పందన , మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఆంధ్రయ గ్రామ పంచాయతీ సెక్రటరీ శాంతి కుమార్ గ్రామ కమిటీ అధ్యక్షులు కొమ్ముల రాజేందర్ రెడ్డి , ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, క్యాషియర్ రమేష్, నవీన్ గౌడ్ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది..

## ఇండోర్ స్టేడియానికి లక్ష విరాళం అందజేత

సూర్య,ముప్కాల్



ముప్కాల్ ఇండోర్ స్టేడియానికి నిశిత గ్రూప్ ఇండస్ట్రీ ఛైర్మన్, బీజేవైయం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకుడు సంతోష్ తనవంతు సహకారంగా రూ.1 లక్ష రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్, దినేష్, గిరి స్వామి, ప్రవీణ్, సంజీవ్ థామస్, వినోద్, లోక సుభాష్ అకాడమీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# నూతన బోరను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

సూర్య కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలోని స్థానిక 39 వ వార్డులో ప్రియా టాకీస్ రోడ్డులో ఉందని కౌన్సిలర్ చైర్పర్సన్ దృష్టికి తీసుకు వెళ్లడం వెంటనే స్పందించి అధికారులతో అక్కడ బోర్ వేయించ డం జరిగిందని ఆమె తెలిపారు. శు క్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ కొబ్బరికాయ కొట్టి బోరును ప్రారంభిం చారు. అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ చెట్లు నాటేటప్పుడు ప్రతి ఒక్కరి బాధ్యత అని పర్యావరణాన్ని కాపాడాలని ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, వార్డ్ కౌన్సిలర్, శ్రీనివాస్,కౌన్సిలర్లు చాట్ల వంశీ, పంపరి శ్రీనివాస్,పాత కృష్ణమూర్తి, మోటూరి శ్రీకాంత్,గోనె శ్రీనివాస్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ లో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం స్థలం ఎంపిక

సూర్య నాగిరెడ్డి పేట్



నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూరు గ్రామంలో ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యం లో నూతనంగా ఏర్పాటు చేయనున్న సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేసినట్టు స్థానిక తహసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం తాండూర్ గ్రామ శివారులోని సర్వేనెంబర్ 86 లో గల నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని తాండూర్ గ్రామ ప్రజా ప్రతినిధులతో కలిసి సర్వేయర్ ద్వారా సర్వే జరిపి స్థలాన్ని ఎంపిక చేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మొహమ్మద్,సర్వేయర్ కరుణాకర్, నాయకులు సంగయ్య , కిష్టయ్య , ప్రభాకర్ ,మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా నియామకం

సూర్య మోర్తాడ్



మోర్తాడ్ మండల కేంద్రానికి చెందిన బండి నారాయణను బాల్కొండ నియోజకవర్గం బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర బీసీ గ్రాడ్యుయేషన్ చైర్మన్ అబ్బ గోని అశోక్ గౌడ్ నియామక పత్రాన్ని నారాయణకు అందించారు. అనంతరం నారాయణ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. తనపై నమ్మకం ఉంచి నియోజకవర్గ స్థాయిలో పదవి కల్పించినందుకు రాష్ట్ర, జిల్లా స్థాయి బీసీ సంక్షేమ సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. నామీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని బీసీ హక్కుల కోసం చేసే పోరాటంలో ముందు వరుసలో ఉంటానని ప్రకటనలు పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆశయాల మేరకే పని చేస్తానన్నారు. ఇలాంటి అవకాశం తగ్గడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## రాజంపేట మండలంలోని రెండు గ్రామాల్లో గ్రామసభలు..

సూర్య రాజంపేట



రాజంపేట మండలంలోని రెండు గ్రామాల్లో గ్రామస భలను నిర్వహిం చడం జరిగి ంది. ఎల్లారెడ్డిపల్లి, ఎల్లాపూర్ తండాలలో ప్రజల నుంచి పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఎల్లాపూర్ తండాలో మొత్తం 46 దరఖాస్తులు రావడం జరిగింది. అలాగే, ఎల్లారెడ్డిపల్లిలో 142 దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తులు నాలుగు ప్రధాన స్కీమ్‌లకు సంబంధించి అధికారుల సమక్షంలో పరిశీలించడానికి సిద్ధం చేయడం జరిగింది. గ్రామసభల్లో ప్రజల సమస్యలు, అభ్యర్థనలు గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులచే చర్యలు చేపట్టడం జరిగింది..

## లింగంపల్లి ఖుర్దులో కాంగ్రెస్ నాయకుల పల్లెనిద్ర

సూర్య,లింగంపేట

లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖుర్దు గ్రామంలో గురువారం రాత్రి కాంగ్రెస్ నాయకులు పల్లె నిద్ర చేశారు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశాల మేరకు పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టి గ్రామస్తులతో బస చేశారు.ఈ సందర్భంగా మండల కోఆర్డినేషన్ కమిటీ గ్రామ ఇన్చార్జ్ మోతె శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పథకాలు ఇంటింటికి చేరుతున్నయా లేవని గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్, యూత్ అధ్యక్షులు సంతోష్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు సంద బాలయ్య,భానుగౌడ్,నవీన్, సతీష్,హరీష్,రాజు,స్వామి,పోచయ్య,అంజయ్య,లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

